క్లుప్తంగా

ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జంగయ్య

కొందుర్గు: ఉపాధి హామీ కూలీలకు వెంటనే బిల్లులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఉత్తరాసిపల్లి గ్రామంలో ఉపాధి కూలీలు చేపడుతున్న పనులను పరిశీలించి, కూలీలతో మాట్లాడారు. తమకు కూలీ డబ్బులు సకాలంలో అందడం లేదని కూలీలు వాపోయారు. రెండు నెలలుగా తాము కూలీ పనులు చేస్తున్నా కేవలం రెండు వారాల డబ్బులు మాత్రమే అందాయని వాపోయారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఉపాధి హామీ పథకానికి సరిపడా నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కూలీలకు సరైన సౌకర్యాలు ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కమిటీ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు జంగయ్య, చంద్రయ్య, రాములమ్మ, నీలమ్మ, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న హోం ఓటింగ్

కేశంపేట: రాష్ట్ర ఎన్నికల కమీషన్ 85 ఏళ్లు పైబడిన వారికి, సదరం సర్టిఫికెట్ కలిగి పోలింగ్ కేంద్రం వరకు రాలేని దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు కల్పించింది. అందులో భాగంగా మండలంలో 22 మంది అర్హులు ఉండగా శనివారం 11 మంది హోం ఓటింగ్‌ను వినియోగించుకున్నారు. మండల ప్రిసైడింగ్ అధికారిగా శిరీష, ఆర్ఐ నివేదిక, రెవెన్యూ సిబ్బంది సరస్వతి, శివ పాల్గొన్నారు.

ప్రజల చూపు.. బీజేపీ వైపు..

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

షాద్‌నగర్‌రూరల్: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని హాజిపల్లికల, కిషన్‌నగర్, చించోడ్ గ్రామాల్లో పాలమూరు బీజేపీ అభ్యర్థి డీకే.అరుణకు మద్దతుగా నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలను కలిసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేయొద్దని, దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

కొత్తూరు: మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణకు మద్దతుగా శనివారం నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, అమడపురం నర్సింహాగౌడ్, నాగరాజుచారి, సదానంద్‌గౌడ్, మాణిక్యం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే మాదిగలకు న్యాయం

మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ కిరణ్‌కుమార్

చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీని గెలిపించుకొని మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటామని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకాల కిరణ్‌కుమార్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం రాత్రి మాదిగ సంఘాల మహాకూటమి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదిగల కోసం పని చేస్తున్నట్లు చెబుతున్న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగల ద్రోహి అన్నారు. పదేళ్లుగా మాదిగలకు అన్యాయం చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీలను మాదిగలు నమ్మే పరిస్థితి లేదని విమర్శించారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మాదిగల మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మాదిగలకు న్యాయం చేస్తారని, అందుకు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడుతున్నామని తెలిపారు. సమావేశంలో మహాకూటమి నాయకులు మల్లన్న నాగరాజు, ప్రేమ్‌రాజ్, మహేందర్, రాజలింగం, దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్ధన్‌రెడ్డి, వసంతం, వీరరేందర్‌రెడ్డి, పెంటయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్ ఉన్నారు.

కంకరతేలి.. గుంతలు పడి..

- అధ్వానంగా గ్రామీణ రోడ్లు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా గుంతలమయంగా మట్టి, కంకరతేలి ప్రమాదానికి నిలయంగా తయారయ్యాయి. అడుగడుగునా గుంతలు పడడంతో ప్రయాణం నరకయాతనగా మారిందని ప్రజలు, వాహనాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజులుగా రోడ్ల మరమ్మతులకు నోచుకోకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.



నక్కలపల్లి సమీపంలో గుంతల రోడ్డు



కేతిరెడ్డిపల్లి నుంచి శంషాబాద్ వెళ్లే రోడ్డు

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రోడ్లు కంకర తేలి, గుంతలమయంగా అధ్వానంగా తయారయ్యాయి. రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. మండలంలోని 28 గ్రామ పంచాయతీల్లో 80 శాతం రోడ్ల దుస్థితి దయనీయంగా మారింది. ఏ గ్రామానికి వెళ్లినా గుంతల రోడ్లే దర్శనమిస్తున్నాయి. పలుమార్లు అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లినా పరిస్థితి ఏమాత్రం మారలేదని వాహనాదారులు ఆరోపిస్తున్నారు. వర్షాలకు ఈ రోడ్లు పూర్తిగా దెబ్బతిని బీటీ రోడ్లు మొత్తం కంకర తేలి గుంతలు ఏర్పడ్డాయి. నిత్యం ప్రయాణం చేసే వాహనాదారులు గ్రామాలకు వెళ్లాలంటే ఈ రోడ్లపై నడకయాతన పడుతున్నామని పేర్కొంటున్నారు. వాహనాలు సైతం దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని తోల్‌కట్ట గేటు సమీపం నుంచి ఎత్‌మార్‌పల్లి, నక్కలపల్లి వరకు అదే విధంగా కనకమామిడి నుంచి కంచమోనీగూడ, చాకలిగూడ వరకు నక్కలపల్లి నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే రహదారి అయిన అటు శంషాబాద్, ఇటు చేవెళ్ల మధ్య కేతిరెడ్డిపల్లి, చాకలిగూడ, వెంకటాపూర్, కందవాడ గ్రామాల రోడ్లు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా దర్శనమిస్తున్నాయి. అధికారులు ఈ రోడ్లను పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గ్రామీణ రోడ్లపై దృష్టి సారించాలని ఆయా గ్రామాల ప్రజలు వాహనాదారులు కోరుతున్నారు.

వాహనాలు పాడవుతున్నాయి..



గ్రామాల్లోని ప్రధాన రోడ్లు గతంలో నిర్మించారు. మళ్లీ ఈ రోడ్లను పట్టించుకున్న వారే లేరు. ముఖ్యంగా కనకమామిడి నుంచి కంచమోనిగూడ, చాకలిగూడ, వెంకటాపూర్, తోల్‌కట్ట నుంచి ఎత్‌మార్‌పల్లి, నక్కలపల్లి గ్రామాల రోడ్లు పూర్తిగా అధ్వానంగా మారాయి. బీటీరోడ్లు కంకర తేలి గుంతలు ఏర్పడ్డాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు రాత్రి వేళల్లో ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనాలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలి.

–దారెడ్డి వెంకట్‌రెడ్డి, కేతిరెడ్డిపల్లి.

ప్రమాదకరంగా గుంతలు



మండల పరిధిలోని నక్కలపల్లి నుంచి శంషాబాద్ వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. ఈ రోడ్డు మార్గాన వెళ్లే వాహనాదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అడుగడుగునా గుంతలు, కంకర తేలి ఉండడంతో ఈ రోడ్లపై వెళ్లాలంటే భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించాలి.

–ప్రవీణ్‌రెడ్డి, ఎత్‌మార్‌పల్లి గ్రామస్తుడు.

రాబోయే రోజులు బీజేపీవే

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



పార్టీలో చేరిన వారితో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

చేవెళ్ల: కేంద్రం, రాష్ట్రంలో కూడా రాబోయే రోజులు బీజేపీవేనని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం సమక్షంలో ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, సీనియర్ నాయకుడు శేరి నర్సింగ్‌రావుల ఆధ్వర్యంలో మండలంలోని ముడిమ్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ శేరి స్వర్ణలతదర్శన్‌తో కలిసి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు శనివారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని ఆ పార్టీకి ఒక్క సీటు కూడా వచ్చే అవకాశం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. పార్టీలో చేరిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనే కరుణాకర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు వై. రాఘవేందర్, గుండాల లక్ష్మీనర్సింలు, లావణ్య, కృష్ణ, సునితారమేశ్, గోనే రాంరెడ్డి, శ్రీను, వీరేశ్, ఆంజనేయులు, సుధాకర్, మహేందర్, బాల్‌రాజ్, రాములు, జంగయ్య, అమరేందర్, లక్ష్మి, శ్రీకాంత్, విజయ్, రజినీకాంత్, సురేశ్, మల్లేశ్, మహేందర్, రాము, రవి, మహేందర్, కృష్ణ, గోపాల్, వెంకటేశ్, భీమయ్య, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, కృపానంద్, రాములు, వెంకటేశ్, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రమణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శర్వలింగం, వైభవ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

చేవెళ్ల: రోజురోజుకు గ్రామాల్లో కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని సంకేపల్లి గ్రామంలో శనివారం బీజేపీకి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మయ్య తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో పామెన భీంభరత్, ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి సతీమణి సీతారెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి సత్యనారాయణరెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో రంజిత్‌రెడ్డిని గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో అందరూ ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయించాలని చెప్పారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీలో చేరిన నాయకులు, నాయకులు జనార్దన్‌రెడ్డి, ఉదయ్‌మోహన్‌రెడ్డి, గోవిందమ్మ, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

కేశంపేట: కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో సుస్థిర పాలన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని అల్వాల గ్రామంలో నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ఎంపీగా పోటీ చేస్తున్న చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రాములుతో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే, కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరేశ్, అల్వాల ఎంపీటీసీ సురేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

మండల పరిధిలోని నిర్దవెల్లి, పోమాల్‌పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో పోమాల్‌పల్లి మాజీ సర్పంచ్ కృష్ణయ్య, రమేశ్, అమీర్, అజహర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వంశీచంద్‌రెడ్డిని గెలిపించండి

షాద్‌నగర్: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రామేశ్వరం, రామేశ్వరం తండా, మొగిలిగిద్ద గ్రామాల్లోని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, ఖాజాఇద్రీస్ అహ్మద్, రాజు, శ్రీశైలం, బాల్‌రాజ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, సురేశ్‌యాదవ్, నర్సింలు, రతన్, భాస్కర్, యాదయ్య, చెన్నయ్య, రమేశ్ పాల్గొన్నారు.

ప్రతిపక్షాలకు ఓటుతో బుద్ధి చెప్పాలి

షాద్‌నగర్‌రూరల్: లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం పట్టణంలోని కుంట్ల రాంరెడ్డి గార్డెన్‌లో గౌడ సంఘం సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. గౌడ సంఘానికి, నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, ఆశన్నగౌడ్, శేఖర్‌గౌడ్, కుమార్‌గౌడ్, ప్రభులింగం గౌడ్, రాములుగౌడ్, గోవర్ధన్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్, రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు: మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా శనివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జెడ్పీటీసీ శ్రావణి, జే.సుదర్శన్‌గౌడ్, దేవేందర్, జనార్దన్ చారి, జగన్, శ్రీను, సురేందర్ పాల్గొన్నారు.



మీర్జాగూడలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

రంజిత్‌రెడ్డిని గెలిపించాలి

మొయినాబాద్: లోక్‌సభ ఎన్నికల తరువాత ఆరు గ్యారంటీలు పక్కాగా అమలవుతాయని, చేయి గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని టీపీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్ కోరారు. మండల పరిధిలోని ఎలుకగూడ, కుత్బుద్దీన్‌గూడ, చందానగర్ తదితర గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాణయ్య, మాజీ ఎంపీటీసీ గణేష్‌గౌడ్, నాయకులు రవి, శంకర్, కృష్ణారెడ్డి వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చేవెళ్ల: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని జిల్లా, మండల నాయకులు అన్నారు. మండలంలోని మీర్జాగూడలో మాజీ సర్పంచ్ భీమయ్య, జనార్ధన్‌ల ఆధ్వర్యంలో, దామరగిద్దలో మాజీ సర్పంచ్‌లు మధుసూదన్‌గుప్తా, వెంకటేశం గుప్తాల ఆధ్వర్యంలోప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

మొయినాబాద్‌రూరల్: గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ స్వరాజ్యం రావాలని అందుకు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎంపీ రంజిత్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుందామని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్, కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్‌లు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అభ్యర్థి రంజిత్‌రెడ్డి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాణయ్య అధ్యక్షతన బూత్‌లెవల్ సభ్యుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహించాలని సూచించారు. పార్టీ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న నాయకులు

మొయినాబాద్‌రూరల్: ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని.. మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, పదేళ్ల పాలనలో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్‌నగర్ ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ జిల్లా నాయకుడు చిలుకూరు గోపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ చౌరస్తాలో గల పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మళ్లీ హామీలు గుప్పిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో భాగంగా నరేంద్ర మోదీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించి చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా రెపరెపలాడించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, నాయకులు రాజమల్లేశ్, వినయ్‌కుమార్, అభి, చందు ఉన్నారు.

మొయినాబాద్: మండల పరిధిలోని ఎలుకగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల యువకులు బీజేపీలో చేరారు. శనివారం ఎలుకగూడ మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ మోకిల మహేందర్, బీఆర్ఎస్ కార్యకర్త శ్రీకాంత్ బీజేపీ కండువా కప్పుకున్నారు. బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సన్‌వెల్లి ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి వారికి కాషాయ కండువాలు కప్పి బీజేపీలోకి స్వాగతించారు. కార్యక్రమంలో నాయకులు గున్నాల గోపాల్‌రెడ్డి, బట్టు రాజమల్లేశ్, విజయ్‌కుమార్, అభి, చందు తదితరులు పాల్గొన్నారు.

షాబాద్: పీఎం మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాదె హరీశ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు దాదె మహేశ్‌లు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామంలో బూత్ అధ్యక్షులు రాజ్‌కుమార్, రాఘవేందర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మస్‌మర్రి మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు నవీన్, సురేశ్‌గౌడ్, రామకృష్ణ, శ్రీనివాస్, మల్లేశం, శ్రీశైలం, రఘు, గోపాల్, నరేశ్, భాస్కర్‌రెడ్డి, శ్రీశైలం తదితరులున్నారు.

నిరుపేదల సంక్షేమమే ధ్యేయం

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి



మొయినాబాద్: రెడ్డిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మొయినాబాద్: బీఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని.. ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మేడిపల్లి, రెడ్డిపల్లి, చందానగర్, అప్పోజీగూడ గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నుంచి చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు జయవంత్, ప్రధాన కార్యదర్శి నర్సింహ్మాగౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్‌లు రవూఫ్, రాజు, ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు సుధాకర్‌యాదవ్, కుమార్, నాయకులు గణేష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాంరెడ్డి, పరమేశ్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాసాని గెలుపు ఖాయం

చేవెళ్ల: చేవెళ్లలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయమని మండల అధ్యక్షుడు ప్రభాకర్, మాజీ ఎంపీపీ ఎం.బాల్‌రాజ్‌లు అన్నారు. మండలంలోని అల్లవాడ, రామన్నగూడ గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలను కలిసి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నడిమోళ్ల లావణ్య, శంకర్, నరేందర్‌రెడ్డి, భీమ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చింటు, శివారెడ్డి, నర్సింలు, వెంకటేశ్, కృష్ణ, రాజు, మానిక్యరెడ్డి, నరేందర్, సత్తి, రాములు, ఎల్లయ్య, రాంప్రసాద్, శ్రీనివాస్, గణేశ్, తదితరులు ఉన్నారు.

మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలి

షాద్‌నగర్: ప్రజల సమస్యలు పట్టని కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేయొద్దని, ప్రజల కోసం ఆలోచించే బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని లోక్‌సభ ఎన్నికల అసెంబ్లీ ఇన్‌చార్జి దూదిమెట్ల బాల్‌రాజ్ కోరారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 8, 9, 26 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్.నటరాజ్, జెడ్పీటీసీ శ్రీలతసత్యనారాయణయాదవ్, శ్రీనివాస్‌గౌడ్, ఈశ్వర్‌రాజు, ప్రతాప్‌రెడ్డి, అనంతయ్య, నర్సింహ్మా, శ్రీనివాస్, నందీశ్వర్, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

కొత్తూరు: మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రచారంలో నాయకులు కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, దేవేందర్‌యాదవ్, కే. శ్రీనివాస్‌గౌడ్, మాదారం నర్సింలు, మెండె కృష్ణ పాల్గొన్నారు.